ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు(అడ్వర్టైజ్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం 29 సెప్టెంబర్ 2024 పేజీలు : 4

# పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిగ్రీ కళాశాలలో అవసరమైన వసతుల కల్పనకు కృషి..
- పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల జాబితా అందించాలి..
- విద్యార్థినులు ఆంగ్ల భాషపై పరిజ్ఞానం పెంచుకోవాలి..
- ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



2లో..

పర్యావరణ సంరక్షణకు విద్యార్దులంతా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు.లూయిా పాశ్చర్ రేబిస్ వ్యాధి నివారణకు టీకా కనుగొన్నారని, ఆయన మరణించిన రోజును పురస్కరించుకొని ప్రపంచ రేబిస్ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, దానికి సంబంధించిన అంశాలను జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్ వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌లి మాట్లాడుతూ, ప్రపంచంలో మానవుల స్పెసిస్ వచ్చి 4 లక్షల సంవత్సరాలు మాత్రమే అవుతుందని, భూమి గ్రహం దాదాపు 400 కోట్ల సంవత్సరాలకు పైగా ఉందని, మానవులు వచ్చి చాలా తక్కువ సమయం అయినప్పటికీ మన కారణంగా అనేక రకాల జాతులు అంతరించి పోతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. భూమిపై మనం ఉన్నంత కాలం, ఇతర జాతుల ఉనికికి ఇబ్బంది కలిగించకుండా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. వీధి కుక్కల దాడుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రేబీస్ వ్యాధి సోకకుండా కుక్కలకు టీకా అందిస్తున్నామని అన్నారు.

- ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్)



## విహారయాత్రను వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విహార యాత్రను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ (అక్షరంన్యూస్): విహార యాత్రను విద్యార్థినులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) కు వెళుతున్న కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థినీల విహార యాత్రను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటామని, పర్యాటక ప్రదేశాలను

మిగతా2 లో..

## దర్జాగా మట్టి దందా..!

- ఆగని మట్టి మొరం అక్రమ తవ్వకాలు
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు
- ఆర్డిఓ తహాసిల్దార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందించిన గ్రామస్తులు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లో మొరం మట్టిఅక్రమ తవ్వకాలు ఆగడం లేదు ఎక్కడపడితే అక్కడే తవ్వకాలు చేసి మొరం మట్టిని తరలించి కావలసిన వారికి అమ్మకాలుచేస్తూ ప్రభుత్వ ఖజానాకుగండి కొడుతున్నారు ప్రభుత్వ పథకాలకు అను మతులు ఇస్తుండడంతో దానిని ఆసరా చే సుకుని అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు గండిమాసానిపేట శివారులోని పందిరేనే కుచ్చులో కూడా అక్రమంగా మొరం తవ్వకా లు జరుగుతున్నాయని గ్రామస్తులు శని వారం ఆర్డి ఓ మన్నే ప్రభాకర్ తాసిల్దార్ మ హేందర్ కుమార్ లకు వేరువేరుగా వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అధికారుల కు పలుమార్లు

మిగతా2 లో..



## పత్తి కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు

- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్..
- 5 సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలుకు ఏర్పాట్లు..
- పత్తి కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన
- పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..



2లో

## అధికారుల నిర్లక్ష్యం..!

### వృధాగా పోతున్న తాగునీరు

శంకరపట్నం/కరీంనగర్/(అక్షరం న్యూస్ ): శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో మిషన్ భగీరథ గేటు వాల్ లీకేజీ తో త్రాగునీరు వృధాగా పోతుందని గ్రామ ప్రజలు, కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.



2లో..

# పర్యావరణ సంరక్షణ అందరి బాధ్యత





(మొదటి పేజీ తరువాయి)

కుక్కలు పెంచుకోవాలనుకునే వారు అడాప్ట్ చేసుకోవాలని, చూసుకునే ఆసక్తి సంపూర్ణంగా ఉంటేనే పెంచుకోవాలని, అనవసరంగా సరదా కోసం కుక్కలను తెచ్చుకొని కొన్ని రోజుల తర్వాత వదిలేయడం చేయవద్దని అన్నారు. విద్యార్థినులంతా పర్యావరణ సంరక్షణకు ముందుకు రావాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, వర్షపు నీరు భూమిలో ఇంకేలా ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, రోజూ కొంత నడక అలవాటు చేసుకోవాలని అన్నారు. వరదల కారణంగా లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రంగా డిగ్రీ కళాశాల అందించిన సేవలు ప్రశంసనీయమని అన్నారు. డిగ్రీ కళాశాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థినులకు అవసరమైన మౌళిక వసతులు, సౌకర్యాలు, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు మొదలగు వివరాలు, కళాశాలలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల జాబితా అందించాలని వెంటనే సరఫరా చేస్తామని కలెక్టర్ తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ లాంగ్వేజ్ కోర్సులు శిక్షణ అందించేందుకు అదనపు కంప్యూటర్, ప్రొజెక్టర్, ఆడిటోరియంలో చైర్, ఆడియో సిస్టమ్ మొదలగు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. హాస్టల్ లలో ఉన్న వసతుల, సమస్యలు గురించి తెలుసుకున్నారు. హాస్టల్ లో టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించేందుకు సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలని, ఉన్న టాయిలెట్ల మరమ్మత్తుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. హాస్టల్ లలో విద్యార్థినుల సంఖ్య పరిగణలోకి తీసుకుంటూ ప్రత్యేక ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేస్తామని అన్నారు. హాస్టల్ లో భోజనం, వసతి బాగా లేదని ఎస్సి హాస్టల్ విద్యార్థినులు తెలుపగా, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. హాస్టల్ కు వచ్చే బియ్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే విద్యార్థినులకు అందించాలని అన్నారు. డిగ్రీ పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగాలు చేయాలనుకునే వారికి ఆంగ్ల పరిజ్ఞానం చాలా అవసరం ఉందని అన్నారు. ఒకే రోజు మనకు ఏ భాష రాదని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడటం ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు స్పోకేన్ ఇంగ్లిష్ పై శిక్షణ అందిస్తామని అన్నారు. మనకు భాష తెలిసినా కూడా మాట్లాడకపోతే నమ్మకం రాదని, చిన్న చిన్న సంభాషణలు ఆంగ్లంలో చేయడం ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. లితెలుగు సాహిత్యవేత్త గుర్రం జాషువా జయంతిలి సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వేడుకలో కలెక్టర్ పాల్గొని గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా డిగ్రీ కళాశాలలో ఆడిటోరియంను పరిశీలించి, కల్పించాల్సిన మౌళిక వసతులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కళాశాల ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# విహారయాత్రను వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి చేసుకోవడం, వాటి విశిష్టతను నలుగురికి తెలిపేందుకు భాగంగా విద్యార్థులను వైల్డ్ లైఫ్ టూరిజం కు పంపుతున్నామని అన్నారు.

మన దగ్గర ఉన్న అద్భుతమైన ప్రాంతాల విలువ మనం తెలుసుకోవాలని, మన జిల్లాలో ఉన్న కోట, చారిత్రక ప్రాంతాలు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.

ఈ రోజు విద్యార్థులు నేచరల్ టూరిజం క్రింద పులిగుండాల అభయారణ్యం (కనకగిరి గుట్టలు) వైల్డ్ లైఫ్ పరిశీలనకు వెళ్తున్నారని అన్నారు. నేడు




విహారయాత్రకు వెళ్తున్న విద్యార్థినులు యాత్రను సంపూర్ణంగా వినియోగించు కోవాలని, యాత్ర నుంచి ఏం నేర్చుకున్నాం అనే అంశాలపై ప్రతి విద్యార్థిని రిపోర్ట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి బి. సుమన్ చక్రవర్తి, ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ రామకుమార స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

- 11కోట్ల 50లక్షల రూపాయల ఋణాలను రైతులకు అందించాం
- సర్వసభ్య సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి




**కరీంనగర్/ చిగురుమామిడి/సెప్టెంబర్ 28(అక్షరం న్యూస్):** చిగురుమామిడి మండల సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభను చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు దాదాపుగా 11కోట్ల 50లక్షలు రూపాయలను దీర్ఘ కాలిక,స్వల్ప కాలిక ఋణాల రూపంలో అందించామని పేర్కొన్నారు.గత యాసంగి సీజన్ ల్లో ప్యాడి సెంటర్ల ద్వారా 1,40,528.40క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసామన్నారు.రైతులు కోళ్ల పరిశ్రమకు, పాడి పరిశ్రమకు, ఇతర వ్యాపారాలకు ఋణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు.అలాగే రైతులు సంఘం ద్వారా అందించే ఎరువులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సంస్థ ద్వారా గునుకులపల్లిలో నిర్మిస్తున్న పెట్రోల్ బంక్,మండల కేంద్రంలోని కార్యాలయంపైన నిర్మించిన మొదటి అంతస్తు నిర్మాణాలు దాదాపుగాపూర్తయ్యాయని,త్వరలోనే వాటిని ప్రారంభిస్తామని తెలిపారు.రైతులు తీసుకున్న ఋణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని చైర్మన్ రమణారెడ్డి కోరారు.ఈ సమావేశంలో సంఘ ఉపాధ్యక్షులు కరివేద మహేందర్ రెడ్డి,నోడల్ ఆఫీసర్ వనజ,సంఘం డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, అందె స్వామి, చిటుమల్ల శ్రీనివాస్, ముద్రకోల రాజయ్య, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, పెరాల లక్ష్మి, మాచమల్ల లక్ష్మి, బండి లక్ష్మి, సొసైటీ సీఈఓ నర్సయ్య,సంఘ సభ్యులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దర్జాగా మట్టి దందా..!

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేసినా అధికారు లు పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు 478 సర్వే నెంబర్ లో సుమారు 35 ఎకరాల భూమి ఉందని ఇందులో 5 ఎకరాల భూమి133 కె వి సబ్ స్టేషన్ కు కేటాయించగా మిగిలిన భూమిలో కొందరు అసైన్డ్ పట్టాలు కలిగి ఉ న్నారని తెలిపారు కొంత భూమిలో స్థలం లేని కొన్ని కులసంఘాల వారు సమాధుల కొరకు స్మశానవాటికగా వాడుకుంటున్నార ని తెలిపారు మట్టి మొరం అక్రమ రవాణా దారులు ఇష్టానుసారంగా తవ్వకాలు జరు పుతుండడంతో సబ్ స్టేషన్ నుండివచ్చే 33 కె.వి లైన్ గల స్తంభాలు కూలిపోయే ప్రమా దం ఏర్పడిందని వారు వాపోతున్నారు వీ టన్నిటిని దృష్టిలో ఉంచుకొని వెంటనే పం దిరినే కుచ్చ భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేపట్టి హద్దులు ఏర్పాటు చేయాలని కోరు తున్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కుచలకంటి శంకర్ ఆట్కరి బ బ్లు రాములు సాయిలు శ్రీనివాస్ రమేష్ కి ష్టయ్య మల్లేష్ బాలయ్య తదితరులు పా ల్గొన్నారు.ం

## పత్తి కొనుగోలుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు




**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 28 (అక్షరంన్యూస్):** పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.వానాకాలం 2024-25 సీజన్ పత్తికొనుగోలు యాక్షన్ ప్లాన్ ను అధికారులు అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 1,99,700 ఎకరాలలో పంట వేయడం జరిగిందని, 1,79,730 మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి వస్తుందని అంచనాతో పత్తి రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ఖమ్మం జిల్లాలో 5 సిసిఐ కేంద్రాలు, 10 జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పొడవు పింజ రకం పత్తి పంట క్వింటాల్ కి 7521 రూపాయలు, మధ్య పింజ రకానికి 7121 రూపాయల మద్దతు ధర ప్రకటించామని, అక్టోబర్ రెండవ వారం నుంచి పత్తి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, పత్తి పంట కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, టాయిలెట్, అవసరమైన పరికరాలు, మొదలగు సౌకర్యాలు సమకూర్చాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రైతులు తాము పండించిన పత్తి పంట తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండే విధంగా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, పత్తి పంట తేమ శాతంపై కరపత్రాలు, మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సరైన ధర కల్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, లీగల్ మెట్రాలజీ అధికారి ఎస్. విజయబాబు, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి. అజయ్ కుమార్, విద్యుత్ శాఖ అధికారి సతీష్, సిసిఐ అధికారులు సతీష్, అవినాష్, యు.డి. తయాదే, జిన్నింగ్ మిల్లుల ప్రొప్రైటర్లు, కాటన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి పి. ప్రవీణ్ కుమార్, మోహిసిన్ సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం..!

(మొదటి పేజీ తరువాయి)

గత నాలుగు రోజుల నుండి వృధాగా పోతున్న పట్టించుకునే నాధుడే కరువాయడమే కాలనీవాసులు తెలిపారు. వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు రోడ్డుపై చేరడంతో పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు, వాహనదారులకు కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సీజనల్ వ్యాధులతో ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వృధాగా పోతున్న త్రాగునీరు రోడ్డుపై నిలవడంతో వ్యాధులు ప్రభలిల్లే ప్రమాదం ఉందన్నారు. గేట్ వాల్ కు మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## విద్యుదాఘాతంతో ఆవు మృతి



**జనగామ జిల్లా /రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 28:** మండలంలోని సోమయ్యకుంటతండ గ్రామ పంచాయతీ పరిధిలోని నక్కబొక్కలతండకు చెం దిన నూనవత్ భాస్కర్ అనే రైతు ఆవు శనివారం ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. సుమారు రూ.70 వేల విలువ గల ఆవు మృతి చెందిందని, విద్యుత్తు శాఖ అధికారులు అదుకోవాలని భాదిత రైతు భాస్కర్ రోదిస్తు కోరారు.

## లోక్ అదాలత్‌లో1497 కేసుల పరిష్కారం



**కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 28/అక్షరంన్యూస్:**ఎల్లారెడ్డి జూనియర్ సివిల్ కోర్టులో న్యాయమూర్తి జి హారిక ఆధ్వర్యం లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో1497 కేసులను పరిష్కరించి నట్లు కోర్టువర్గాలు తెలిపాయి ఇందులో క్రి మినల్ కేసులు101ఎక్సైజ్ కేసులు 23పిట్టి కేసులు1337 ఐటిఆర్ట్ కేసులు16 బ్యాంకు కు సంబంధించినవి 20 కేసులు ఉన్నాయి ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీని వాసులు లింగంపేట ఎస్సై అరుణ్ కుమార్ నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డి ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ న్యాయవాదులు జి గోపాల్ రావు పద్మ పండరి సాయి ప్రకాష్ దేశ్ పాండేఎల్లా రెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నవీధ్ శ్రీనివాస్ సాయిబాబా కోర్టు సిబ్బంది తది తరులు కక్షిదారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన కాంగ్రెస్ నాయకులు



**శంకరపట్నం/కరీంనగర్/ సెప్టెంబర్ 28(అక్షరం న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోని కేశవపట్నం నుండి పాపయ్యపల్లి వరకు బీటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి తిరుపతి మాట్లాడుతు కేశవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని పాపయ్య పల్లె గ్రామస్తులకు వర్షాకాలంలో రహదారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని కేశవపట్నం నుండి పాపయ్య పల్లెకు వెళ్లేందుకు తారు రోడ్డు,బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రయాణికుల గ్రామస్తుల కష్టాలు తీర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులను తన వంతు కృషిచేసి ప్రయాణికుల, గ్రామస్తుల కష్టాలు తీర్చేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, యువజన కాంగ్రెస్ కార్యదర్శి గోడిశాల ప్రవీణ్, పాపయ్య పల్లె గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడలో ఐసిడిసి పోషక మహెూత్సవం









**- పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 28 (అక్షరంన్యూస్):** ఐసిడిసి పోషక మహెూత్సవంలో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామూహిక సీమంతాలకు ముఖ్యఅతిథిగా సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టరాగమయి హాజరై 51మంది మహిళలకు సీమంతం, 21మంది పిల్లల కు అక్షరాభ్యాసం8 మంది చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఐసిడిసి మరియు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమంలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నారు ఒక అవకాశాన్ని బాలింతలు గాని గర్భిణీ స్త్రీలు గాని ఉపయోగించుకోవాలి అలాగే ప్రభుత్వం అంగన్వాడి సెంటర్లను మోలగీతం చేయడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుంది,చదువు, ఆరోగ్యంతో పాటు పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు.. బోధనలోనూ కొత్త పద్ధతులతో సరికొత్త రూపం సంతరించుకోనున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్టా రాగమయి, డిప్యూటీ ఎమ్మార్వో వనజ, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, ఎస్సై కొండలరావు, డాక్టర్ రష్మిక, ఐసిడిసి పోషన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కే బాబు, సిడిపిఓ నిర్మల జ్యోతి, ఏసి డిపిఓ షేక్ మహబూబ్, రత్తమ్మ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, మాజీ ఎంపీటీసీ దగ్గుల రఘుపతి రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి,రాయల రాము, తుమ్మలపల్లి రమేష్,లయన్స్ క్లబ్ సభ్యులు కర్నాటి లక్ష్మారెడ్డి, సేలం వెంకటరెడ్డి, వెంకట్ నారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు..

**- నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు..**




**ఖమ్మం/తల్లాడ సెప్టెంబర్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం నగర బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నగర కేంద్రంలో ఘనంగా వారి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.. మొదటగా ఖమ్మం జిల్లా బిఆర్ ఎస్ ాార్యాలయం, తెలంగాణ భవన్ లో తెలంగాణ ఉద్యమకారులు %ద% నాయకులు కేక్ కటింగ్ నిర్వహించారు.. తమ అభిమాన నాయకుడు పుట్టినరోజు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి కార్యాలయంలో రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ ఎస్ పి క్యాంపులో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నాయకులు పండ్లను అందజేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నాయకత్వంలో ఖమ్మం జిల్లా నాయకత్వం బలంతో బలంతో.. రాష్ట్ర నాయకత్వం ఆశీర్వాదంతో ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడిగా పనిచేస్తూ.. నాడు అధికారంలో ఉన్న నేడు ప్రతిపక్షంలో ఉన్న నిరుపేదల అవసరాలకు నిత్యం పాటుపడుతూ.. ప్రజల పక్షాన పోరాడుతూ.. నాయకులకు, కార్యకర్తలకు మరియు అభిమానులకు అండగా నిలిచే బిఆర్ ఎస్ పార్టీ నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అవరోధించాలని నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆకాంక్షిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, బురాన్, అబ్బాస్, భావాని, నగేష్ కుమార్, సతీష్, నాగనబొయిన నాగరాజు, అసిఫ్ అహ్మద్ వెంకట్,చంద్రకాని శ్రీనివాస్,దుర్గ ప్రసాద్,అబ్దుల్, పాషా, జావీద్, హరి, చోటు, సిరాజ్,మోహన్, కృష్ణ, అంజి,కత్తి శ్రీను, చింటూ తదితరులు పాల్గొన్నారు.





# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి



**- పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి**
**- ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రతిపాదనల రూపకల్పన,**
**- జాఫర్ బావిని కలెక్టర్ తో కలిసి పరిశీలించిన పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి...**

**ఖమ్మం /తల్లాడ సెప్టెంబర్ 28 (అక్షరంన్యూస్):** ఖమ్మం ఖిల్లా పైకి వెళ్లేందుకు ఏర్పాటు చేయనున్న రోప్ వే జాఫర్ బావితో ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రతిపాదన స్థలాన్ని, జాఫర్ బావిని పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎం.డి. ప్రకాశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఖిల్లా పైకి వెళ్లి సందర్శించే విధంగా రోప్ వే ఏర్పాటుకు అనువుగా ఉండే ప్రాంతంపై చర్చించారు. ఎక్విప్మెంట్, ఖమ్మం ఖిల్లా కు రావడానికి రోడ్డు అనుకూలత, పార్కింగ్, టాయిలెట్స్ ఏర్పాటుపై స్థలం లభ్యత పై ఎం.డి. చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇళ్లపై నుండి వెళ్లే విధంగా కాకుండా ఓపెన్ ప్లేస్ నుండి రోప్ వే ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని తెలిపారు. అంతకుముందు జాఫర్ బావిని, బావి వైపు జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# విహార యాత్రలతో విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుంది






**- జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి**
**- ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో పులిగుండాల అభయారణ్యం విహార యాత్రలో పాల్గొన్న జిల్లా టూరిజం అధికారి..**

**ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 28 (అక్షరంన్యూస్):** విహార యాత్రలతో విజ్ఞానం తోపాటు, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి అన్నారు. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శనివారం ఖమ్మం మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులతో జిల్లాలోని పులిగుండాల అభయారణ్యం విహార యాత్రలో టూరిజం అధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా టూరిజం అధికారి మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని, పచ్చని కొండలు, చిక్కని అటవీ ప్రాంతం, ఆహ్లాదకరమైన



వాతావరణానికి తోడు పక్షుల కిలకిలరావాలతో సందడిగా వుండే పులిగుండాల ప్రాజెక్టు సందర్శనగా విహార యాత్ర శనివారం చేపట్టినట్లు తెలిపారు. పెనుబల్లి మండలం బ్రాహ్మళకుంట గ్రామ సమీపాన అటవీ ప్రాంతంలో గిరిజన రైతుల భూములు సాగు అవసరాల నిమిత్తం కొండల నడుమ పులిగుండాల సాగునీటి ప్రాజెక్టు నిర్మాణం జరిగిందని, పులిగుండాల ప్రత్యేకతల గురించి విద్యార్థినులకు వివరించారు. ఈ ప్రాజెక్టు కొండల నడుమ అటవీ ప్రాంతంలో ఉండడంతో సాగునీటి అవసరాలు తీరుస్తూనే, పర్యాటక కేంద్రంగా దినదినాభివృద్ధి చెందుతుందని పర్యాటక అధికారి తెలిపారు. విహార యాత్రలో ఎంతసేపు చూసినా తనివితీరని ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, విద్యార్థినులు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. పద్మావతి, ఎన్ఎస్ఎస్ పిఓ జి. కుమార స్వామి, డిగ్రీ కళాశాల అధ్యాపకులు శ్యామలాదేవి, శైలజ, గాయత్రి, సింధు, ఫారెస్ట్ బీట్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సింఎంఆర్ రిలీఫ్ ఫండ్ పంపిణి..



**శంకరపట్నం/కరీంనగర్/సెప్టెంబర్ 28(అక్షరం న్యూస్ ):** అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన ముత్తోజ్ మురళి కి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలం కన్నాపూర్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు తాడికొండ సదానంద చారి,పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ఆర్థిక చెక్కు ను మురళికి పంపిణీ చేశారు.బసవయ్య మాట్లాడుతూ వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.

## ఆరోగ్యకరమైన గుండెపై ప్రజలకు అవగాహన...

**-పిహెచ్సి డాక్టర్ శ్రావణ్.**



**శంకరపట్నం/కరీంనగర్/సెప్టెంబర్ 28( అక్షర న్యూస్) :** శంకరపట్నం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి లో భాగంగా జాతీయ హృదయ దినోత్సవ పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 95 మంది మండల పరిధిలోని పారిశుద్ధ కార్మికుల,మండల పరిధిలోని గ్రామ ప్రజల రక్త నమూనాలను వైద్య సిబ్బంది సేకరించారు.వ్యాధి నిర్ధారణకై 65 శాంపిల్ ని కరీంనగర్ టీ డయాగ్నస్టిక్ కేంద్రానికి పంపారు.డాక్టర్ శ్రావణ్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆహారం,శరీరానికి అనువైన వ్యాయామం, దురవాట్లకు దూరంగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా పని చేస్తోందన్నారు.అస్థిరంగా రొమ్మునొప్పి,రక్తపోటు అధికమవటం,గుండె పని విధానంలో అసాధారణంగా ఉండటం లాంటివి కనిపించగానే పీహెచ్సీ ని సంప్రదించాలి.వేళకు ఆహారం తీసుకోకపోవడం, వ్యక్తిగత,వృత్తిపరమైన ఒత్తిళ్లు,తగినంత వ్యాయమం లేకపోవడం వంటివి గుండె పనితీరును మందగింపజేస్తున్నాయి.

రక్తనాళాల్లో కోలెస్ట్రాల్ స్థాయిలు పెరిగిపోవడం కూడా గుండె పనితీరును ప్రభావితం చేస్తుందన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు.ఆకు కూరలు గుండెకు ఎంతో మంచిది.క్యాన్సర్ వంటి రోగాలను సైతం దరిచేరనివ్వవు. పాలకూర, కొత్తమీద, ర్యాడిష్ మొదలైన వాటిలో కొవ్వు శాతం తక్కువ ఉండటంతో పాటు ఫోలిక్ యాసిడ్,మెగ్నీషియం,కాల్షియం, పోటాషియం ఎక్కువగా లభిస్తాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పర్చడంలో ఎంతో సహాయపడతాయి. గోధుమలు, బార్లీ, పప్పు ధాన్యాలు, బీన్స్ మొదలైనవి ఆహారంలో తీసుకోవడం మంచిది. వీటిలో ఉండే విటమిన్స్, ఐరన్, ఫైబర్ యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. దీని ద్వారా గుండె పనితీరు మెరుగుపడుతుంది. టోమాటోలు,యాపిల్స్,సోయా వంటివి రోజువారీగా తీసుకున్నట్లయితే గుండెను పూర్తిగా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రాఘవేంద్ర రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ సర్వోత్తమ్ రెడ్డి,సిహెచ్వో భాస్కర్, ఏం ఎల్ హెచ్ పి డాక్టర్లు సురేష్, శృతి, సన, శ్రావణి, ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.